క్లుప్తంగా

మ్యాన్‌హోల్‌కు మరమ్మతు



తుక్కుగూడలో మ్యాన్‌హోల్‌కు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలో మ్యాన్ హోల్‌కు అధికారులు మరమ్మతులు చేయించారు. ఈనెల 16న ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోల్‌పై 'ఆదమరిస్తే అంతే'.. అనే కథనం ప్రచురితమైన విషయం విదితమే. దీనికి స్పందించిన ఏఈ.కె.భార్గవ్‌రెడ్డి గురువారం మరమ్మతులు చేయించారు.

డ్రైనేజీ పనుల పరిశీలన



నాదర్‌గుల్‌లో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో గురువారం మేయర్ చిగురింత పారిజాత పర్యటించారు. 27వ డివిజన్‌లో డ్రైనేజీ పైప్ లైన్ పనులను డీఈఈ జ్యోతితో కలిసి పరిశీలించారు. నాణ్యతతో డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని అధికారులు, సంబంధిత గుత్తేదారులకు సూచించారు. అభివృద్ధి పనులను అన్ని డివిజన్‌లో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కార్యకర్తలు శ్రమించాలి

బీజేపీ మీడియా సెల్ కన్వీనర్



మాట్లాడుతున్న సుధాకర్‌శర్మ

తుక్కుగూడ: మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని ఆ పార్టీ మీడియా సెల్ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్‌శర్మ సూచించారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని రావిర్యాల గ్రామంలో ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సమావేశాల ద్వారా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మణ్, మున్సిపల్ ఛైర్మన్ కె.మధుమోహన్, కౌన్సిలర్ వై.శివకుమార్, బి.యాదగిరిరెడ్డి, నాయకులు పి.వెంకటాచారి పాల్గొన్నారు.

విజేతలకు ట్రోఫీ అందజేత



గుర్రంగూడలో విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న నిర్వాహకులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ జీఎస్ఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పలు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఫైనల్‌లో రాజవర్ధన్ టీం విన్నర్‌గా, జంగారెడ్డి టీం రన్నర్‌గా నిలిచారు. విజేతలుగా నిలిచిన జట్టుకు ట్రోఫీతో పాటు నగదును అందచేశారు. కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు గ్రౌండ్ స్పాన్సర్‌గా వ్యవహరించిన గుర్రం సాయికిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

మీర్‌పేట: పేకాట ఆడుతున్న ఆరుగురిని ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బడంగ్‌పేట సాయిబాలాజీ హోమ్స్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ ఎస్ఓటీ బృందం గురువారం దాడి చేశారు. గణపతి చంద్రశేఖర్, లాల్‌కోట్ చంద్రశేఖర్, పల్లెల సుమన్‌కుమార్, పెద్ది రాజులు, ముక్కు మాల్యాద్రి, టి.శ్రీనులను అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.14 వేల నగదు, ఐదు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

మాణిక్‌రెడ్డిని గెలిపించండి

ఆమనగల్లు: మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని, ఎన్నికల్లో మాణిక్‌రెడ్డిని గెలిపించాలన్నారు.

ఆరోగ్య 'యోగ'ం

ఉరుకుల పరుగుల జీవితంలో సగటు మనిషి తన ఆరోగ్య స్థితిగతులను పట్టించుకోవడం లేదు. అసలు ఆరోగ్య సంరక్షణకు తగిన సమయాన్ని కేటాయించడము కాదుకదా.. కనీసం ఏం తింటున్నారో కూడా తెలియనంత బిజీగా ఉంటూ ఆరోగ్యాన్ని కొవ్వొత్తిలా కరగదీసుకుంటున్న నేపథ్యంలో.. ధ్యానమే సంజీవని అంటున్నారు యోగా గురువులు. కాస్త సమయాన్ని వ్యాయామానికి కేటాయించి ఆరోగ్యంగా జీవించండంటూ దీవిస్తున్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- మానసిక ప్రశాంతతకు దివ్య ఔషధం
- రోగాల కట్టడికి చక్కటి ఆయుధం
- సాంప్రదాయ శిక్షణతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం

హుడాకాంప్లెక్స్: వాతావరణ కాలుష్యంతో సగటు మనిషి రకరకాల వ్యాధుల బారిన పడుతున్నాడు. మానసిక సమస్యలూ ఎదుర్కొంటున్నాడు. శబ్ద, వాయు కాలుష్యంతో కృంగిపోతున్న నేపథ్యంలో వీటన్నింటికీ విరుగుడు ఒకటేనని, అది యోగాతోనే సాధ్యమని యోగా నిపుణులు చెబుతున్నారు. చెప్పడమే కాదు. అదే నిజమేనంటూ నిరూపిస్తున్నారు. అందుకు దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'యోగా దినోత్సవం' అంటూ ఏటా జూన్ 21న సంబురాలు జరపడం గమనార్హం. ఇదిలా ఉండగా.. ఇటీవల కాలంలో దేశంలో కాలుష్యం పెరిగిపోయింది. దేశ రాజధాని ఢిల్లీ లాంటి మహానగరం కాలుష్య కోరల్లో చిక్కి విలవిలలాడుతోంది. అక్కడి జనాభా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో తల్లడిల్లుతున్నారు. అంతే కాదు దేశ ఆర్థిక రాజధాని అయిన ముంబాయి లాంటి నగరాన్ని అనేక మంది విడిచి.. సొంతూరు బాట పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులే ఇప్పుడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నెలకొన్నాయి. ఉదయం పూట చలి, మధ్యాహ్నం ఎండ ఎలా ఉన్నా.. కాలుష్యం పెరిగి నగర జనాభాను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

దివ్య ఔషధం 'అష్టాంగ యోగా'

ఇలా అనేక రుగ్మతులతో బాధపడుతున్న సగటు జీవికి ఇప్పుడు భారతీయ సనాతన ఋషి సాంప్రదాయమైన 'అష్టాంగ యోగా' విద్య వారికి నూతన జీవితాన్ని ప్రసాదిస్తోంది. ప్రశాంతమైన మనసుతో సరికొత్త తేజస్సును అందిస్తోంది. ఈ శిక్షణలో వ్యాయామాలు, ఆసనాలు, ప్రాణాయామాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం నేర్పిస్తున్నారు. వీటితో పాటు పచ్చి కూరగాయలు, మిరియాల కషాయం, మునగాకు సూప్, రాగి జావా, మొలకలు వంటి శుద్ధి చేసిన పదార్థాలు అందిస్తున్నారు. ఎటువంటి అనారోగ్యాన్నయినా తనంతట తానుగా ఫీల్ చేసుకోగలిగే హైడ్రాలాజిన్ అనే ఒక గొప్ప బౌద్ధ సన్యాసుల విద్యని సెల్ఫ్ ఫీలింగ్ సిస్టంను నేరిపించడం జరుగుతోంది. ఈ శిక్షణ ద్వారా మానసికంగా కృంగిపోతున్న వారు.. మానసికంగా దృఢంగా ఉండడానికి కావలసిన కొన్ని కొత్త ప్రాణాయామాలు నేర్పిస్తున్నారు. ఇలా సగటు వ్యక్తి ఎదుర్కొంటున్న మానసిక, శారీరక సమస్యల నుంచి ఈ శిక్షణ ఇచ్చి, చక్కటి జీవితాన్ని ప్రసాదిస్తోంది యోగా శిక్షణ. సరూర్‌నగర్ లోటస్‌ల్యాప్ స్కూల్‌లో ఈ నెల 28వ తేదీ నుంచి రెండో బ్యాచ్ ప్రారంభం కానుంది. నడుము, వెన్ను నొప్పులు, షుగర్ మొక్కళ్ల నొప్పులకు ఒక నూతన యోగా విధానం ద్వారా తగ్గించబడుతుంది.



యోగాలో శిక్షణ పొందుతున్న ధ్యానులు

రోగనిరోధక శక్తి పెరిగింది



యోగా శిక్షణలో చేరిన తరువాత నాలో సరికొత్త ఉత్తేజం నెలకొంది. నూతన విధానాల ద్వారా రోగనిరోధక శక్తి పెరిగింది. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నాను. ఇక్కడ నేర్పించే ధ్యానంతో పూర్తి ప్రశాంతతను పొందగలుగుతున్నాను. యోగా శిక్షణలో కొత్త విధానాలు చాలా అద్భుతంగా ఉన్నాయి.

– పెద్దబొమ్మ శైలజ, గృహిణి

వేల మందికి శిక్షణిచ్చాం



రెండు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల్లో కొన్ని వేల మందికి శిక్షణ ఇచ్చాము. కరోనా అనంతరం అనేక మందిపై ఔషధాల ప్రభావం పడింది. దీంతో అనేక అనారోగ్యాలు, దుష్ప్రభావాలు చుట్టుముట్టాయి. యోగా ద్వారా వారిని వాటి నుంచి దూరం చేయడం చాలా సంతోషంగా ఉంది. యోగా శిక్షణలో చేస్తున్న సేవలను గుర్తించి యోగా రత్న, నవరత్న, స్వధర్మయోగి, శ్రీయోగేశ్వర్ సేవా రత్న లాంటి అవార్డులు వరించాయి.

– ఇస్మాయిల్, యోగా గురువు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఎల్‌బీనగర్, రాక్ టౌన్ కాలనీ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు. 11కేవీ వాంబే కాలనీ ఫీడర్ పరిధిలోని కాలనీలలో మధ్యా హ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

యువకుడి అదృశ్యం



షేక్ వాజిద్ (ఫైల్)

పహాడీషరీఫ్: మతిస్థిమితం లేని ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. షాహిన్‌నగర్ ఝుంఝుం కాలనీకి చెందిన షేక్ వాజిద్(30)కు మానసిక స్థితి సరిగ్గా లేని కారణంగా సమీపంలోనే ఉండే సోదరి ఇంట్లో నివాసం ఉంటున్నాడు. తాగుడుకు సైతం బానిసయ్యాడు. ఈ క్రమంలోనే గత నెల 20న కిరాణ దుకాణానికి వెళుతానని చెప్పి బయటికెళ్లిన వాజిద్ తిరిగి ఇంటికి రాలేదు. గతంలో కూడా మూడు పర్యాయాలు వెళ్లి తిరిగొచ్చినప్పటికీ.. ఈ సారి మాత్రం రాలేదు. ఈ విషయమై అతని సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇతని ఆచూకీ తెలిసిన వారు బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో గాని 94906 17172 నంబర్‌లో సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

శివగంగ బ్రహ్మోత్సవాలకు బందోబస్తు

మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్

- రాజరాజేశ్వర ఆలయం వద్ద ఏర్పాట్ల పరిశీలన



ఆలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్

మహేశ్వరం: శ్రీశివగంగ రాజరాజేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలకు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని మహేశ్వరంజోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో రాజరాజేశ్వర ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు అవసరమైన నిఘా, గస్తీ ఏర్పాట్లకు ఆలయ అధికారులు, పాలకవర్గంతో చర్చించారు. మొత్తం 250 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నా మన్నారు. ఒక ఏసీపీ, ఆరుగురు ,సీఐలు, 20 మంది ఎస్ఐలు , మరో 20 మంది ,ఏఎస్ఐలు ఇతర సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. 30 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వాహనాల రాకపోకలకు అక్షిత వెంచర్, హనుమాన్ గుడి వెనుక నుంచి బైపాస్ రోడ్డును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉత్సవాలకు వచ్చే వాహనాలను నాలుగు చోట్ల పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అక్షిత వెంచర్, హనుమాన్ గుడి వెనుక, గడికోట, రైతు వేదికల వద్ద పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఏసీపీ అంజయ్య సీఐ మధుసూదన్, శివగంగ రాజరాజేశ్వర ఆలయ కమిటీ ఛైర్మన్ సుధీర్ గౌడ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేపడదాం

బీఆర్‌ఎస్ నేత అరవింద్‌శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న అరవింద్‌శర్మ

మీర్‌పేట: ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని మండలాలు, గ్రామాలు, వార్డులు, డివిజన్లలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మీర్‌పేటలో ఆయన మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలతో పాటు దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేయాలని తెలిపారు. సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కార్యదర్శి అంజయ్య ముదిరాజ్, తుక్కుగూడ అధ్యక్షుడు లక్ష్మయ్య, కందుకూరు అధ్యక్షుడు జయేందర్ ముదిరాజ్, మీర్‌పేట డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు కామేష్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఆర్.కృష్ణయ్య

హుడాకాంప్లెక్స్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం పరిధి సరూర్‌నగర్ మండల కేంద్రంలోని విక్టోరియా మెమోరియల్ హోం గ్రౌండ్‌లో బీసీ ఐక్యవేదిక, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం సంయుక్తంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడాపోటీల్లో కూడా ముందుండాలన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా స్నేహపూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. మానసిక, శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమన్నారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్ల నుంచి 32 టీమ్‌లు టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయని, రెండు రోజుల పాటు పోటీలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం నాయకులు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు అనంతయ్య, జాతీయ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, సత్యనారాయణ, చౌటుపల్లి సురేష్, విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు జంగం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిపథంలో జల్‌పల్లి

నిధులు కేటాయించిన మంత్రి సబితకు కృతజ్ఞతలు: సాది



పుష్పగుచ్ఛం అందజేసి మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న అహ్మద్ సాది

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో అంతర్గత రహదారుల నిర్మాణం కోసం హెచ్ఎండీఏ ద్వారా రూ.45 కోట్లు కేటాయించేలా చొరవ చూపిన మంత్రి సబితారెడ్డికి మజ్లిస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అహ్మద్‌సాది కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మజ్లిస్, టీఆర్ఎస్ కలిసికట్టుగా కొనసాగుతూ జల్‌పల్లి మున్సిపాలిటీని ప్రగతి పథంలో తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా 28 వార్డులలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీలో మంత్రి సబిత, మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీల కృషి ఫలితంగానే రూ.10 కోట్ల డ్రైయిన్ బాక్స్ నిర్మాణ పనులు కూడా జరిగాయని పేర్కొన్నారు. మున్ముందు కూడా తమ మిత్రత్వాన్ని ఇలాగే కొనసాగిస్తూ అభివృద్ధి పనులు చేస్తామన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

తుమ్మలూరు సర్పంచ్ సురేఖారెడ్డి



తుమ్మలూరులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సురేఖారెడ్డి, వైద్యులు

మహేశ్వరం: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని తుమ్మలూరు గ్రామ సర్పంచ్ మద్ది సురేఖారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె వార్డు సభ్యురాలు, వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు చేసుకోవాలన్నారు. ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. కంటి వెలుగు వంటి పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నామని, అవసరమైతే, శస్త్రచికిత్సలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటికల శ్రీహరి ముదిరాజ్, మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, బీఆర్ఎస్ నాయకులు గట్టగళ్ల చంద్రయ్య, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో వీరాంజనేయ స్వామి

మహేశ్వరం: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయం ముస్తాబైంది. శనివారం నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలు ఈనెల 20వ తేదీ (మూడు రోజులు) వరకు జరగనున్నాయని ఆలయ ట్రస్టీలు రఘుమారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ అధికారి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. మంత్రి సబితారెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎంపీపీ రఘుమారెడ్డి, సర్పంచ్ అనిత, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహాభోగ్ భండారోకి రండి



మంత్రికి ఆహ్వానపత్రం అందజేస్తున్న నాయకులు

పహాడీషరీఫ్: గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ మహాభోగ్ భండారో కార్యక్రమాన్ని ప్రారంభించాలని జల్‌పల్లి మున్సిపాలిటీ నాయకులు కోరారు. మాజీ సర్పంచ్ సూరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సబితారెడ్డిని కాలనీవాసులు గురువారం కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు యంజాల జనార్దన్, నాయకులు అర్జున్, నగేష్, చంద్రంచారి, భాస్కర్ నాయక్, వెంకటేశ్ నాయక్, గంగు నాయక్, బాబునాయక్, రవినాయక్, భాష నాయక్ పాల్గొన్నారు.

వాలీబాల్ మీట్-2023 బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న అతిథులు

హుడాకాంప్లెక్స్: 36వ ఆలిండియా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వాలీబాల్ మీట్–2023 సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జీఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్, హెచ్ఓడీ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు జనార్దన్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఉద్యోగులు ప్రతిరోజు ఒకరోజు గంట క్రీడలకు కేటాయించాలని అన్నారు. అనంతరం క్రీడలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన కోల్‌కతా ఏడీజీ పవార్ మాట్లాడుతూ.. కరోనాతో రెండేళ్లుగా జీఎస్ఐలో స్పోర్ట్స్ మీట్ జరగలేదని తెలిపారు. ఆలిండియా పరంగా మొదటగా వాలీబాల్ మీట్–2023 నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆలిండియా నుంచి 8 జట్లు పోటీ పడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి మహిళా అర్జున్ అవార్డు గ్రహీత జి.ములినిరెడ్డి, డీడీజీజీఎస్ ఐటీఐసీ హెచ్ ఎస్.ప్రసాద్, భాటియా, సంజయ్‌చౌదరి, డా.ఎంఎల్.దొర, నరేందర్, చంద్రయ్య, బి.శ్రీనివాస్‌రావు, అనిల్‌కుమార్, సురేష్, చక్రేశ్వర్ పాల్గొన్నారు.

గడ్డి వాములు దగ్ధం



దగ్ధమైన గడ్డివాము

కందుకూరు: ఓ రైతు తన పొలంలో గడ్డికి నిప్పుపెట్టడంతో పక్కన ఉన్న మరో రైతు పొలంలో గడ్డి వాములు దగ్ధమయ్యాయి. ఈ సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని బైరాగిగూడకు చెందిన అందుగుల కుమార్ పశువుల మేత నిమిత్తం తన పొలంలో గడ్డి వాములు వేసుకున్నాడు. కాగా గురువారం మధ్యాహ్నం సమయంలో పొలంలోని గడ్డి వాములు దగ్ధమయ్యాయని తోటి రైతుల నుంచి సమాచారం అందడంతో అక్కడికి వెళ్లాడు. అప్పటికే గడ్డి వాములు పూర్తిగా కాలిపోయాయి. కాగా తన పక్క పొలం వ్యక్తి రవీందర్ అతని పొలంలోని గడ్డికి నిప్పు పెట్టి నిర్లక్ష్యంగా వదిలేయడంతోనే తన పొలంలోకి మంటలు వ్యాప్తించి గడ్డివాములు దగ్ధమైనట్లు గుర్తించాడు. తనకు జరిగిన నష్టానికి కారణమైన రవీందర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కుమార్ పోలీసులకు పిర్యాదు చేశాడు.

క్లుప్తంగా

మ్యాన్‌హోల్‌కు మరమ్మతు


తుక్కుగూడలో మ్యాన్‌హోల్‌కు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలో మ్యాన్ హోల్‌కు అధికారులు మరమ్మతులు చేయించారు. ఈనెల 16న ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోల్‌పై 'ఆదమరిస్తే అంతే'.. అనే కథనం ప్రచురితమైన విషయం విదితమే. దీనికి స్పందించిన ఏఈ.కె.భార్గవ్‌రెడ్డి గురువారం మరమ్మతులు చేయించారు.

డ్రైనేజీ పనుల పరిశీలన


నాదర్‌గుల్‌లో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో గురువారం మేయర్ చిగురింత పారిజాత పర్యటించారు. 27వ డివిజన్‌లో డ్రైనేజీ పైప్ లైన్ పనులను డీఈఈ జ్యోతితో కలిసి పరిశీలించారు. నాణ్యతతో డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని అధికారులు, సంబంధిత గుత్తేదారులకు సూచించారు. అభివృద్ధి పనులను అన్ని డివిజన్‌లో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కార్యకర్తలు శ్రమించాలి

బీజేపీ మీడియా సెల్ కన్వీనర్


మాట్లాడుతున్న సుధాకర్‌శర్మ

తుక్కుగూడ: మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని ఆ పార్టీ మీడియా సెల్ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్‌శర్మ సూచించారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని రావిర్యాల గ్రామంలో ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సమావేశాల ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మణ్, మున్సిపల్ ఛైర్మన్ కె.మధుమోహన్, కౌన్సిలర్ వై.శివకుమార్, బి.యాదగిరిరెడ్డి, నాయకులు పి.వెంకటాచారి పాల్గొన్నారు.

విజేతలకు ట్రోఫీ అందజేత


గుర్రంగూడలో విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న నిర్వాహకులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ జీఎస్ఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పలు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఫైనల్‌లో రాజవర్ధన్ టీం విన్నర్‌గా, జంగారెడ్డి టీం రన్నర్‌గా నిలిచారు. విజేతలుగా నిలిచిన జట్టుకు ట్రోఫీతో పాటు నగదును అందచేశారు. కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు గ్రౌండ్ స్పాన్సర్‌గా వ్యవహరించిన గుర్రం సాయికిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

మీర్‌పేట: పేకాట ఆడుతున్న ఆరుగురిని ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బడంగ్‌పేట సాయిబాలాజీ హోమ్స్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ ఎస్ఓటీ బృందం గురువారం దాడి చేశారు. గణపతి చంద్రశేఖర్, లాల్‌కోట్ చంద్రశేఖర్, పల్లెల సుమన్‌కుమార్, పెద్ది రాజులు, ముక్కు మాల్యాద్రి, టి.శ్రీనులను అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.14 వేల నగదు, ఐదు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

మాణిక్‌రెడ్డిని గెలిపించండి

ఆమనగల్లు: మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని, ఎన్నికల్లో మాణిక్‌రెడ్డిని గెలిపించాలన్నారు.

ఆరోగ్య 'యోగ'ం

ఉరుకుల పరుగుల జీవితంలో సగటు మనిషి తన ఆరోగ్య స్థితిగతులను పట్టించుకోవడం లేదు. అసలు ఆరోగ్య సంరక్షణకు తగిన సమయాన్ని కేటాయించడము కాదుకదా.. కనీసం ఏం తింటున్నారో కూడా తెలియనంత బిజీగా ఉంటూ ఆరోగ్యాన్ని కొవ్వొత్తిలా కరగదీసుకుంటున్న నేపథ్యంలో.. ధ్యానమే సంజీవని అంటున్నారు యోగా గురువులు. కాస్త సమయాన్ని వ్యాయామానికి కేటాయించి ఆరోగ్యంగా జీవించండంటూ దీవిస్తున్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- మానసిక ప్రశాంతతకు దివ్య ఔషధం
- రోగాల కట్టడికి చక్కటి ఆయుధం
- సాంప్రదాయ శిక్షణతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం

హుడాకాంప్లెక్స్: వాతావరణ కాలుష్యంతో సగటు మనిషి రకరకాల వ్యాధుల బారిన పడుతున్నాడు. మానసిక సమస్యలూ ఎదుర్కొంటున్నాడు. శబ్ద, వాయు కాలుష్యంతో కృంగిపోతున్న నేపథ్యంలో వీటన్నింటికీ విరుగుడు ఒకటేనని, అది యోగాతోనే సాధ్యమని యోగా నిపుణులు చెబుతున్నారు. చెప్పడమే కాదు. అదే నిజమేనంటూ నిరూపిస్తున్నారు. అందుకు దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'యోగా దినోత్సవం' అంటూ ఏటా జూన్ 21న సంబురాలు జరపడం గమనార్హం. ఇదిలా ఉండగా.. ఇటీవల కాలంలో దేశంలో కాలుష్యం పెరిగిపోయింది. దేశ రాజధాని ఢిల్లీ లాంటి మహానగరం కాలుష్య కోరల్లో చిక్కి విలవిలలాడుతోంది. అక్కడి జనాభా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో తల్లడిల్లుతున్నారు. అంతే కాదు దేశ ఆర్థిక రాజధాని అయిన ముంబాయి లాంటి నగరాన్ని అనేక మంది విడిచి.. సొంతూరు బాట పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులే ఇప్పుడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నెలకొన్నాయి. ఉదయం పూట చలి, మధ్యాహ్నం ఎండ ఎలా ఉన్నా.. కాలుష్యం పెరిగి నగర జనాభాను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

దివ్య ఔషధం 'అష్టాంగ యోగా'

ఇలా అనేక రుగ్మతులతో బాధపడుతున్న సగటు జీవికి ఇప్పుడు భారతీయ సనాతన ఋషి సాంప్రదాయమైన 'అష్టాంగ యోగా' విద్య వారికి నూతన జీవితాన్ని ప్రసాదిస్తోంది. ప్రశాంతమైన మనసుతో సరికొత్త తేజస్సును అందిస్తోంది. ఈ శిక్షణలో వ్యాయామాలు, ఆసనాలు, ప్రాణాయామాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం నేర్పిస్తున్నారు. వీటితో పాటు పచ్చి కూరగాయలు, మిరియాల కషాయం, మునగాకు సూప్, రాగి జావా, మొలకలు వంటి శుద్ధి చేసిన పదార్థాలు అందిస్తున్నారు. ఎటువంటి అనారోగ్యాన్నయినా తనంతట తానుగా ఫీల్ చేసుకోగలిగే హైడ్రాలాజిన్ అనే ఒక గొప్ప బౌద్ధ సన్యాసుల విద్యని సెల్ఫ్ ఫీలింగ్ సిస్టంను నేర్పించడం జరుగుతోంది. ఈ శిక్షణ ద్వారా మానసికంగా కృంగిపోతున్న వారు.. మానసికంగా దృఢంగా ఉండడానికి కావలసిన కొన్ని కొత్త ప్రాణాయామాలు నేర్పిస్తున్నారు. ఇలా సగటు వ్యక్తి ఎదుర్కొంటున్న మానసిక, శారీరక సమస్యల నుంచి ఈ శిక్షణ ఇచ్చి, చక్కటి జీవితాన్ని ప్రసాదిస్తోంది యోగా శిక్షణ. సరూర్‌నగర్ లోటస్‌ల్యాప్ స్కూల్‌లో ఈ నెల 28వ తేదీ నుంచి రెండో బ్యాచ్ ప్రారంభం కానుంది. నడుము, వెన్ను నొప్పులు, షుగర్ మొక్కల నొప్పులకు ఒక నూతన యోగా విధానం ద్వారా తగ్గించబడుతుంది.


యోగాలో శిక్షణ పొందుతున్న ధ్యానులు

రోగనిరోధక శక్తి పెరిగింది



యోగా శిక్షణలో చేరిన తరువాత నాలో సరికొత్త ఉత్తేజం నెలకొంది. నూతన విధానాల ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగింది. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నాను. ఇక్కడ నేర్పించే ధ్యానంతో పూర్తి ప్రశాంతతను పొందగలుగుతున్నాను. యోగా శిక్షణలో కొత్త విధానాలు చాలా అద్భుతంగా ఉన్నాయి.

– పెద్దబొమ్మ శైలజ, గృహిణి

వేల మందికి శిక్షణిచ్చాం



రెండు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల్లో కొన్ని వేల మందికి శిక్షణ ఇచ్చాము. కరోనా అనంతరం అనేక మందిపై ఔషధాల ప్రభావం పడింది. దీంతో అనేక అనారోగ్యాలు, దుష్ప్రభావాలు చుట్టుముట్టాయి. యోగా ద్వారా వారిని వాటి నుంచి దూరం చేయడం చాలా సంతోషంగా ఉంది. యోగా శిక్షణలో చేస్తున్న సేవలను గుర్తించి యోగా రత్న, నవరత్న, స్వధర్మయోగి, శ్రీయోగేశ్వర్ సేవా రత్న లాంటి అవార్డులు వరించాయి.

– ఇస్మాయిల్, యోగా గురువు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఎల్‌బీనగర్, రాక్‌టౌన్ కాలనీ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు. 11కేవీ వాంబే కాలనీ ఫీడర్ పరిధిలోని కాలనీలలో మధ్యా హ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

యువకుడి అదృశ్యం


షేక్ వాజిద్ (ఫైల్)

పహాడీషరీఫ్: మతిస్థిమితం లేని ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. షాహిన్‌నగర్ ఝుంఝుం కాలనీకి చెందిన షేక్ వాజిద్(30)కు మానసిక స్థితి సరిగ్గా లేని కారణంగా సమీపంలోనే ఉండే సోదరి ఇంట్లో నివాసం ఉంటున్నాడు. తాగుడుకు సైతం బానిసయ్యాడు. ఈ క్రమంలోనే గత నెల 20న కిరాణ దుకాణానికి వెళుతానని చెప్పి బయటికెళ్లిన వాజిద్ తిరిగి ఇంటికి రాలేదు. గతంలో కూడా మూడు పర్యాయాలు వెళ్లి తిరిగొచ్చినప్పటికీ.. ఈ సారి మాత్రం రాలేదు. ఈ విషయమై అతని సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇతని ఆచూకీ తెలిసిన వారు బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో గాని 94906 17172 నంబర్‌లో సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

శివగంగ బ్రహ్మోత్సవాలకు బందోబస్తు

మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్

- రాజరాజేశ్వర ఆలయం వద్ద ఏర్పాట్ల పరిశీలన


ఆలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్

మహేశ్వరం: శ్రీశివగంగ రాజరాజేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలకు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని మహేశ్వరంజోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో రాజరాజేశ్వర ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు అవసరమైన నిఘా, గస్తీ ఏర్పాట్లకు ఆలయ అధికారులు, పాలకవర్గంతో చర్చించారు. మొత్తం 250 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నా మన్నారు. ఒక ఏసీపీ, ఆరుగురు ,సీఐలు, 20 మంది ఎస్ఐలు , మరో 20 మంది ,ఏఎస్ఐలు ఇతర సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. 30 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వాహనాల రాకపోకలకు అక్షిత వెంచర్, హనుమాన్ గుడి వెనుక నుంచి బైపాస్ రోడ్డును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉత్సవాలకు వచ్చే వాహనాలను నాలుగు చోట్ల పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అక్షిత వెంచర్, హనుమాన్ గుడి వెనుక, గడికోట, రైతు వేదికల వద్ద పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఏసీపీ అంజయ్య సీఐ మధుసూదన్, శివగంగ రాజరాజేశ్వర ఆలయ కమిటీ ఛైర్మన్ సుధీర్ గౌడ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేపడదాం

బీఆర్ఎస్ నేత అరవింద్‌శర్మ


సమావేశంలో మాట్లాడుతున్న అరవింద్‌శర్మ

మీర్‌పేట: ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని మండలాలు, గ్రామాలు, వార్డులు, డివిజన్లలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మీర్‌పేటలో ఆయన మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలతో పాటు దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేయాలని తెలిపారు. సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కార్యదర్శి అంజయ్య ముదిరాజ్, తుక్కుగూడ అధ్యక్షుడు లక్ష్మయ్య, కందుకూరు అధ్యక్షుడు జయేందర్ ముదిరాజ్, మీర్‌పేట డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు కామేష్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య


టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఆర్.కృష్ణయ్య

హుడాకాంప్లెక్స్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం పరిధి సరూర్‌నగర్ మండల కేంద్రంలోని విక్టోరియా మెమోరియల్ హోం గ్రౌండ్‌లో బీసీ ఐక్యవేదిక, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం సంయుక్తంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడాపోటీల్లో కూడా ముందుండాలన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా స్నేహపూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. మానసిక, శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమన్నారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్ల నుంచి 32 టీమ్‌లు టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయని, రెండు రోజుల పాటు పోటీలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం నాయకులు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు అనంతయ్య, జాతీయ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, సత్యనారాయణ, చౌటుపల్లి సురేష్, విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు జంగం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిపథంలో జల్‌పల్లి

నిధులు కేటాయించిన మంత్రి సబితకు కృతజ్ఞతలు: సాది


పుష్పగుచ్ఛం అందజేసి మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న అహ్మద్ సాది

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో అంతర్గత రహదారుల నిర్మాణం కోసం హెచ్ఎండీఏ ద్వారా రూ.45 కోట్లు కేటాయించేలా చొరవ చూపిన మంత్రి సబితారెడ్డికి మజ్లిస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అహ్మద్‌సాది కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మజ్లిస్, టీఆర్ఎస్ కలిసికట్టుగా కొనసాగుతూ జల్‌పల్లి మున్సిపాలిటీని ప్రగతి పథంలో తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా 28 వార్డులలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీలో మంత్రి సబిత, మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీల కృషి ఫలితంగానే రూ.10 కోట్ల డ్రెయిన్ బాక్స్ నిర్మాణ పనులు కూడా జరిగాయని పేర్కొన్నారు. ముమ్ముందు కూడా తమ మిత్రత్వాన్ని ఇలాగే కొనసాగిస్తూ అభివృద్ధి పనులు చేస్తామన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

తుమ్మలూరు సర్పంచ్ సురేఖారెడ్డి


తుమ్మలూరులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సురేఖారెడ్డి, వైద్యులు

మహేశ్వరం: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని తుమ్మలూరు గ్రామ సర్పంచ్ మద్ది సురేఖారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె వార్డు సభ్యురాలు, వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు చేసుకోవాలన్నారు. ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. కంటి వెలుగు వంటి పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నామని, అవసరమైతే, శస్త్రచికిత్సలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటికల శ్రీహరి ముదిరాజ్, మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, బీఆర్ఎస్ నాయకులు గట్టగళ్ల చంద్రయ్య, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు


ప్రత్యేక అలంకరణలో వీరాంజనేయ స్వామి

మహేశ్వరం: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయం ముస్తాబైంది. శనివారం నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలు ఈనెల 20వ తేదీ (మూడు రోజులు) వరకు జరగనున్నాయని ఆలయ ట్రస్టీలు రఘుమారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ అధికారి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. మంత్రి సబితారెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎంపీపీ రఘుమారెడ్డి, సర్పంచ్ అనిత, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహాభోగ్ భండారోకి రండి


మంత్రికి ఆహ్వానపత్రం అందజేస్తున్న నాయకులు

పహాడీషరీఫ్: గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ మహాభోగ్ భండారో కార్యక్రమాన్ని ప్రారంభించాలని జల్‌పల్లి మున్సిపాలిటీ నాయకులు కోరారు. మాజీ సర్పంచ్ సూరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సబితారెడ్డిని కాలనీవాసులు గురువారం కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు యంజాల జనార్దన్, నాయకులు అర్జున్, నగేష్, చంద్రంచారి, భాస్కర్ నాయక్, వెంకటేశ్ నాయక్, గంగు నాయక్, బాబునాయక్, రవినాయక్, భాష నాయక్ పాల్గొన్నారు.

వాలీబాల్ మీట్-2023 బ్రోచర్ ఆవిష్కరణ


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న అతిథులు

హుడాకాంప్లెక్స్: 36వ ఆలిండియా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వాలీబాల్ మీట్–2023 సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జీఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్, హెచ్ఓడీ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు జనార్దన్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఉద్యోగులు ప్రతిరోజు ఒకరోజు గంట క్రీడలకు కేటాయించాలని అన్నారు. అనంతరం క్రీడలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన కోల్‌కతా ఏడీజీ పవార్ మాట్లాడుతూ.. కరోనాతో రెండేళ్లుగా జీఎస్ఐలో స్పోర్ట్స్ మీట్ జరగలేదని తెలిపారు. ఆలిండియా పరంగా మొదటగా వాలీబాల్ మీట్–2023 నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆలిండియా నుంచి 8 జట్లు పోటీ పడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి మహిళా అర్జున్ అవార్డు గ్రహీత జి.ములినిరెడ్డి, డీడీజీజీఎస్ ఐటీఐసీ హెచ్ ఎస్.ప్రసాద్, భూటియా, సంజయ్‌చౌదరి, డా.ఎంఎల్.దొర, నరేందర్, చంద్రయ్య, బి.శ్రీనివాస్‌రావు, అనిల్‌కుమార్, సురేష్, చక్రేశ్వర్ పాల్గొన్నారు.

గడ్డి వాములు దగ్ధం


దగ్ధమైన గడ్డివాము

కందుకూరు: ఓ రైతు తన పొలంలో గడ్డికి నిప్పుపెట్టడంతో పక్కన ఉన్న మరో రైతు పొలంలో గడ్డి వాములు దగ్ధమయ్యాయి. ఈ సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని బైరాగిగూడకు చెందిన అందుగుల కుమార్ పశువుల మేత నిమిత్తం తన పొలంలో గడ్డి వాములు వేసుకున్నాడు. కాగా గురువారం మధ్యాహ్నం సమయంలో పొలంలోని గడ్డి వాములు దగ్ధమయ్యాయని తోటి రైతుల నుంచి సమాచారం అందడంతో అక్కడికి వెళ్లాడు. అప్పటికే గడ్డి వాములు పూర్తిగా కాలిపోయాయి. కాగా తన పక్క పొలం వ్యక్తి రవీందర్ అతని పొలంలోని గడ్డికి నిప్పు పెట్టి నిర్లక్ష్యంగా వదిలేయడంతోనే తన పొలంలోకి మంటలు వ్యాప్తించి గడ్డివాములు దగ్ధమైనట్లు గుర్తించాడు. తనకు జరిగిన నష్టానికి కారణమైన రవీందర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కుమార్ పోలీసులకు పిర్యాదు చేశాడు.